ఆరోగ్యం మరియు మానవ సేవల విభాగం

# డెవలప్మెంటల్ డిజబిలిటీస్ DD మాఫీ డివిజన్: సర్వీస్ సారాంశం

2024

NEBRASKA
Good Life. Great Mission.

## చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్

*క్రింద పేర్కొన్న సర్వీస్ నిర్వచనం మరియు పరిమితులలో అన్నీ వివరాలు మరియు ఆవశ్యకతలు చేర్చబడవు. సర్వీస్ ప్రమాణాలు, పరిమితులు, ప్రొవైడర్ రకాలు మరియు అర్హతలు మరియు రీయింబర్స్మెంట్ సమాచారం కోసం తగిన మెడిక్ఎయిడ్ HCBS DD మాఫీని చూడండి.*

### మాఫీ లభ్యత

కంప్రెహెన్సివ్ డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ (CDD) మాఫీ
డెవెలప్మెంటల్ డిజబిలిటీస్ అడల్ట్ డే (DDAD) మాఫీ

### NFOCUS సర్వీస్ కోడ్‌లు

**చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ - ఏజెన్సీ** 8338

### సర్వీస్ నిర్వచనం

చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ అనేది వ్యాపారం లేదా కమ్యూనిటీలో అందించే నివాసయోగ్యమైన సర్వీస్. చిన్న సమూహాల వొకేషన సపోర్ట్‌లో, పాల్గొనే వ్యక్తి, లేదా వ్యక్తుల సమూహం, పని నైపుణ్యాలు మరియు తగిన ఉద్యోగ ప్రవర్తనను నేర్చుకుంటారు, ఇది భవిష్యత్తులో తగిన ఉద్యోగాన్ని పొందడానికి వీలు కల్పిస్తుంది.

### ప్రధాన నియమాలు

A. పాల్గొనేవారు తమ అవసరాల ఆధారంగా ప్రతి సర్వీసును ఎంచుకోవాలి.

1. సర్వీసులు స్వతంత్రతను మరియు కమ్యూనిటీలో కలిసిపోవడాన్ని మెరుగుపరచాలి; మరియు
2. ఎంచుకున్న మాఫీ సర్వీసులు మరియు వాటిని అందించే వారి గురించి పాల్గొనేవారి వ్యక్తిగత సపోర్ట్ ప్లాన్ (ISP)లో డాక్యుమెంట్ చేయాలి.

B. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్‌లో ఇవి ఉంటాయి:

1. కమ్యూనిటీ వ్యాపార వాతావరణంలో పని అనుభవాన్ని పొందుతూ డబ్బును సంపాదించడానికి పాల్గొనేవారికి అవకాశాలు;
   a. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్‌ను అందుకుంటున్న పాల్గొనే వ్యక్తి కమ్యూనిటీ వ్యాపారంలో ఉద్యోగం పొందరు.
   b. ఏజెన్సీ ప్రొవైడర్ ఉద్యోగం కోసం వ్యాపారంతో కాంట్రాక్ట్ కలిగి ఉంటారు మరియు ఆ వ్యాపారం, కాంట్రాక్ట్ కోసం ఏజెన్సీ ప్రొవైడర్‌కు చెల్లింపు చేస్తుంది.
   c. పని పూర్తి చేసిన పాల్గొనే వ్యక్తి లేదా పాల్గొనే వ్యక్తుల సమూహానికి ఏజెన్సీ ప్రొవైడర్ చెల్లింపులు చేస్తారు.
2. పాల్గొనే వ్యక్తులు మరియు ఉద్యోగులు లేదా కస్టమర్‌ల మధ్య సంభాషణలకు అవకాశాలు; మరియు
3. వ్యక్తిగత సంరక్షణ, ఆరోగ్య నిర్వహణ కార్యకలాపాలు, మరియు పర్యవేక్షణలో మద్ధతు.

C. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ కాంపిటేటివ్ ఇంటిగ్రేటెడ్ ఎంప్లాయ్మెంట్ కాదు.

D. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ ఒక హాబిలిటేటివ్ సర్వీస్ మరియు ఇందులో హాబిలిటేషన్ కార్యక్రమాలు చేర్చబడాలి. వ్యక్తిగత హాబిలిటేషన్ కార్యక్రమాలను తప్పక నిర్వహించాలి, మరియు సర్వీసును అందించే ప్రతిసారి డేటాను రికార్డ్ చేయాలి.

E. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ ఉదాహరణలలో క్రింద పేర్కొన్నటు వంటి పని చేస్తున్న వ్యక్తి లేదా సిబ్బందితో సహా మరియు వారికే పరిమితం కాకుండా ఈ క్రిందివి ఉంటాయి:

1. ల్యాండ్‌స్కేపింగ్;

2. గడ్డి కోయడం/మంచు తొలగించడం;
3. శుభ్రం చేయడం;
4. పత్రాలను క్రమబద్ధీకరించడం లేదా మడత పెట్టడం;
5. వార్త పత్రికల రూట్లు;
6. లాండ్రీ; లేదా
7. టేబుల్‌లను శుభ్రం చేయడం, పాత్రలు కడగటం, లేదా సిల్వర్‌వేర్‌ను రోల్ చేయడం.

F. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్టులో ఈ క్రింది పరిమితులు ఉంటాయి:

1. ప్రొవైడర్‌కు సొంతమైన లేదా అద్దెకు తీసుకున్న, లేదా ఏజెన్సీ ప్రొవైడర్ నియంత్రిత రెసిడెన్షియల్ ప్రదేశంలో చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ అందించబడదు.
2. వొకేషనల్ రీహాబిలిటేషన్ సర్వీసులకు అర్హత లేదని నిర్ధారించబడిన పాల్గొనే వ్యక్తికి మాత్రమే చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ లభిస్తుంది.
3. పాల్గొనే వ్యక్తి చిన్న సమూహాల వొకేషనల్ సపోర్టును ఇతర డే సర్వీసులతో కలిపి పొందవచ్చు, అయితే మొత్తంగా అన్నీ వారానికి 35 గంటలను మించరాదు. సోమవారం ఉదయం 12:00 నుండి ఆదివారం రాత్రి 11:59 వరకు ఒక వారంగా నిర్వచించబడుతుంది. ఇతర డే సర్వీసులు:

   a. అడల్ట్ డే;
   b. బిహేవియరల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   c. కమ్యూనిటీ ఇంటిగ్రేషన్;
   d. డే సపోర్ట్‌లు;
   e. మెడికల్ ఇన్-హోమ్ హాబిలిటేషన్;
   f. ప్రీవొకేషనల్; మరియు
   g. వొకేషనల్ రీహాబిలిటేషన్ జాబ్ సీకింగ్ మరియు జాబ్ కోచింగ్.

4. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ ఈ క్రింది వాటితో సహా పబ్లిక్ ఎడ్యుకేషన్ ద్వారా లభించే ఏదైనా సర్వీస్ లేదా సర్వీసులో భాగంగా ఉండదు:

   a. ఆఫ్టర్-స్కూల్ పర్యవేక్షణ మరియు ఎండాకాలం విరామాలు, షెడ్యూల్ చేసిన స్కూల్ సెలవులు, మరియు టీచర్ ఇన్-సర్వీసు వంటి స్కూల్ సెషన్ లేని సమయాల్లో పగటిపూట సర్వీసులతో సహా స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ కార్యక్రమాలు;
   b. ఎంచుకున్న స్కూల్ (పబ్లిక్, ప్రైవేట్, లేదా హోమ్)తో సంబంధం లేకుండా పాల్గొనే వారి కోసం స్థానిక స్కూల్ డిస్ట్రిక్ట్ ఏర్పాటు చేసిన స్కూల్ గంటలలో; మరియు
   c. అందించే లేదా లభించే విద్యా సర్వీసుల గంటలు, వారానికి 35 గంటల డే సర్వీసుల మొత్తంలో చేర్చబడతాయి.

5. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ మెడిక్ఎయిడ్ ద్వారా అందించే ఇతర సమాన సర్వీసులతో ఓవర్‌ల్యాప్, భర్తీ, లేదా డూప్లికేట్ కాకూడదు.
6. పాల్గొనే వ్యక్తి కమ్యూనిటీలో కాంపిటీటివ్, ఇంటిగ్రేటెడ్ ఉద్యోగాన్ని ప్రారంభించినప్పుడు చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ ముగుస్తుంది.

## ప్రొవైడర్ ఆవశ్యకతలు

*క్రింద పేర్కొన్న సమాచారంలో ప్రొవైడర్ ల ఆవశ్యకతలు అన్నీ చేర్చబడలేదు. ఈ నిర్దిష్ట DD సర్వీస్‌ల ప్రొవైడర్ ల గురించి సాధారణ సమాచారం కోసం ఉద్దేశించబడింది.*

A. మాఫీ సర్వీసుల ప్రొవైడర్‌లు అందరూ:

1. మెడిక్ఎయిడ్ ప్రొవైడర్ అయ్యి ఉండాలి;
2. నెబ్రాస్కా అడ్మినిస్ట్రేటివ్ కోడ్ మరియు నెబ్రాస్కా స్టేట్ చట్టాలకు వర్తించే అన్నీ శీర్షికలకు అనుగుణంగా ఉండాలి;
3. మెడిక్ఎయిడ్ విభాగం మరియు దీర్ఘ-కాల సంరక్షణ సర్వీస్ ప్రొవైడర్ ఒప్పందంలో వివరించిన ప్రమాణాలను పాటించాలి;
4. అభ్యర్థించినప్పుడు DHHS శిక్షణలను పూర్తి చేయాలి; మరియు
5. యూనివర్సల్ జాగ్రత్తలను తీసుకోవాలి.

B. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్టును DD ఏజెన్సీ ప్రొవైడర్ అందించగలరు.

1. DD ఏజెన్సీ ప్రొవైడర్ అనేది DD సర్వీసులను అందించడానికి మెడిక్‌ఎయిడ్ ప్రొవైడర్‌గా నమోదు చేసుకున్న మరియు DHHS ద్వారా ధృవీకరణ పొందిన కంపెనీ మరియు ఇది ఈ క్రింది బాధ్యతలను కలిగి ఉంటుంది:

   a. పాల్గొనేవారితో కలిసి పని చేసే ఉద్యోగులను నియమించడం మరియు పర్యవేక్షించడం;
   b. అర్హతలు, అనుభవం మరియు ప్రదర్శించిన సామర్థ్యాల ఆధారంగా సిబ్బందిని నియమించడం;
   c. అవసరమైన సంరక్షణ స్థాయిని అందించడానికి సిబ్బందికి అర్హత ఉండేలా శిక్షణను అందించడాన్ని నిర్ధారించాలి;
   d. శిక్షణ ప్రణాళికలు DHHSకు అందుబాటులో ఉంచడానికి అంగీకరించాలి;
   e. సర్వీసుల తగినంత లభ్యత మరియు నాణ్యతను నిర్ధారించాలి; మరియు
   f. ఇతర అడ్మినిస్ట్రేటివ్ విధులు.

C. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్టు స్వీయ-నిర్దేశం కాదు.
D. పాల్గొనేవారి బంధువు, కానీ సంరక్షకుడు లేదా ఇతర చట్టబద్ధంగా బాధ్యత ఉన్న వ్యక్తి కాకుండా ఇతర ఆవశ్యకతలను అన్నిటినీ అందుకునే వారు చిన్న సమూహాల వొకేషనల్ సపోర్టును అందించవచ్చు. ఈ సర్వీస్ కేవలం ఏజెన్సీ ప్రొవైడర్ నుండి మాత్రమే అందించబడుతుంది కాబట్టి, బంధువు తప్పనిసరిగా ఏజెన్సీ ప్రొవైడర్ ఉద్యోగి అయ్యి ఉండాలి.

## రేట్లు

A. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్టును పాల్గొనేవారి వార్షిక స్వతంత్ర బడ్జెట్ మొత్తం నుండి కొనుగోలు చేయాలి.
B. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ గంటల ప్రకారం రేట్ల రీయింబర్స్ చేయబడుతుంది.
C. రవాణా ఖర్చు:

   1. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ సమయంలో రేటులో ఇది చేర్చబడుతుంది;
   2. చిన్న సమూహాల వొకేషనల్ సపోర్ట్ అందించే చోటుకు వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు; మరియు
   3. చిన్న సమూహా వొకేషనల్ సపోర్ట్ ముగిసే చోట నుండి తిరిగి వెళ్ళడానికి అయ్యే రవాణా ఖర్చు రేటులో చేర్చబడదు.

D. మాఫీ నిధులను ఈ క్రింది వాటి కోసం ఉపయోగించరాదు:

   1. పాల్గొనేవారి వేతనాలను చెల్లించడానికి లేదా వాటికి జోడించడానికి; లేదా
   2. వ్యాపారానికి ప్రోత్సాహక చెల్లింపులు, సబ్సిడీలు, సంబంధం లేని వొకేషనల్ శిక్షణ ఖర్చుల కోసం, లేదా పాల్గొనేవారి వేతనాలను పెంచడం కోసం.

E. DD రేట్లు DD ప్రొవైడర్ వెబ్‌పేజీపై జాబితా చేయబడతాయి.

   1. ఒక సమయంలో కేవలం ఒక ఫీజు షెడ్యూల్ మాత్రమే అమలులో ఉంటుంది.
   2. ప్రతి షెడ్యూల్‌కు ప్రారంభ తేదీ ఉంటుంది; ఫీజు షెడ్యూల్ ఇకపై చెల్లుబాటు కానప్పుడు ముగింపు తేదీ జోడించబడుతుంది.